నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 29, డిసెంబర్ 2023 పేజీలు: 04



## పాలకుర్తికి వెలుగైన..

# యశస్వినిరెడ్డి

తొర్రూరు (నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 29)

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ కొలువుదీరింది...రాష్ట్ర కాంగ్రెస్‌లో యువతరానికి సాలు పడింది .. నెనరు గల్ల తల్లి కోడలు నెగ్గింది....రాజకీయ కురు వృద్ధుల అంచనాలను తల్లకిందులు చేసి చరిత్ర సృష్టించిన వీరనారి యశ్వినిరెడ్డి అనుకున్నది.సాధించాలనే లక్ష్యంతో హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఎన్ని ఒడుదొడుకులు ఎదురైన మాట తప్పని మడమ తిప్పని నేత గా నిరూపించు కున్నారు..తన స్థానంలో కోడల్కైన యశ్వినిరెడ్డిని రాజకీయ అరంగేట్రం చేయించి వెన్నుదన్నుగా ఉన్నారు. అత్తమాటను గౌరవిస్తూ..ఆమె ఆశయ సాధనకు నేను సైతం అంటూ పాలకుర్తి నుండి ఎన్నికల బరిలో నిలబడి శాసన సభ్యురాలుగా గెలుపొందారు..యశ్వినిరెడ్డి

2 లో



ప్రజల బతుకుల్లో వెలుగులు నింపే
కీర్తి కిరీటం...

అత్త ఝాన్సీ ఆశయానికి...ఆయుధం

వయస్సులో చిన్న...
ఆలోచనలో మిన్నా.

ప్రవహావేగంలా ప్రజా పరిపాలన

## పారదర్శక పాలనకు ప్రజా పాలన ..

# తొలి అడుగు



2

-ఆరు గ్యారెంటీల హామీ పథకానికి అర్హులు దరఖాస్తు చేసుకోండి

-బ్రహ్మం గారి వీధి 14వ వార్డులో ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ జగత్ పల్లి. డిసెంబర్ 28:

పారదర్శక పాలనకు ప్రజా పాలన తొలి అడుగు అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని 14వ వార్డు బ్రహ్మంగారి ఆలయంలో ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్సహాయులైన, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించాలన్నదే తమ అభిమతమని చెప్పారు. జిల్లాలోని 255 గ్రామపంచాయతీలలో, ఐదు మునిసిపాలిటీలు 79 వార్డులలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో ఆరు గ్యారెంటీ లతోపాటు ఆహార భద్రతా కార్డు (రేషన్ కార్డు) కు కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.





## పాలకుర్తికి వెలుగైన యశస్వినిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)






ఆమె ఇప్పుడు..సకల జనుల బతుకుల్లో బతుకమ్మ అయ్యింది.కొత్తగాలి వీచి ప్రవాస పాలపిచ్చుక అయ్యింది. యశస్వినిరెడ్డి ఇక్కడి ప్రజల మనసుల్లో సింగిడి అయ్యింది.సమాజసేవే లక్ష్యంగా పనిచేస్తున్న హనుమాండ్ల రాజేందర్ ఝాన్సీ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు మరింత ఉత్సహాన్ని నింపాయి.ఈ అస్త్ర లతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృపథంలో నడిపించాలని కృతనిశ్చయంతో ముందుకు సాగుతుంది.. యశస్విని రెడ్డి గ్రామాలలో, పట్టణాలలో సభలు పెట్టి ప్రజలకు మరింత చేరువ అవుతున్నారు..ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, రైతు భరోసా పథకం , చేయూత పథకం ప్రజలకు చేరవేసేందుకు ప్రజా పాలన పేరిట సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు దరఖాస్తుల స్వీకరణ కార్యంక్రమానికి స్వీకారం చుట్టారు..మామిడాల యశస్వినిరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమంటే ..ఇందిరమ్మ పాలన. ప్రజల మదిలో మెదిలే ఇందిర గాంధీ పరిపాలనను తీసుకువచ్చే దిశలో రేవంత్‌రెడ్డి నడుము బిగించారు. అదే ఒరవడితో ఝాన్సీ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అడుగులేస్తు... ముందుకు సాగుతున్నారు..యశస్వినిరెడ్డి. వయస్సు చిన్నద్కైన ఆలోచన,ఆశయం పెద్దది. ఆమె అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర రాజకీయాల్లో మరింత ఉన్నతికి ఎదగాలని, పాలకుర్తి ప్రజల మనసులో చెరగని ముద్రవేసుకోవాలని కోరుకుంటున్నారు.



## పారదర్శక పాలనకు ప్రజా పాలన తొలి అడుగు

(మొదటి పేజీ తరువాయి..)


అనంతరం పెద్దమందడి, పెబ్బేరు మండలాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ బ్రహ్మం చారి, మున్సిపల్ కమిషనర్ విజయసింహారెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి నవీన్ రెడ్డి, విద్యుత్ శాఖ డిఈ నరేంద్ర కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, లక్కాకుల సతీష్ కుమార్, తైలం శంకర్ ప్రసాద్, వివిధ వార్డుల కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన అభయహస్తం 6 గ్యారంటీలకు శ్రీకారం

**వేములపల్లి డిసెంబర్ 28:**

**వేములపల్లి మండలంలోని అన్నపురెడ్డిగూడెం,** తిమ్మారెడ్డి గూడెం గ్రామాలలో అభయహస్తం గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన వేములపల్లి మండల ఎంపీపీ పుట్టల సునీత కృపయా, ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు అందరికీ ఉచిత ఆరోగ్యశ్రీ 10 లక్షలు బీమా పథకాలను అమలు చేసింది. మిగతా అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులకు ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టింది అని చెప్పారు. ప్రజలు ప్రతి ఒక్కరు ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి తహశీల్దార్ శ్రీనివాస్ శర్మ, ఎం పీ డి ఓ సంగీత, ఏవో రుసేంద్రమని, డిప్యూటీ తహసిల్దార్ నిర్మల దేవి, శెట్టిపాలెం ఎంపిటిసి పల్ల వీరయ్య, ఇరు గ్రామాల సర్పంచులు మరియు గ్రామ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సంక్షేమమైన పరిపాలన అందించాలి



### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ డిసెంబర్ 28:**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమమైన పరిపాలన అందించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గువ్వల బలరాజు మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినా ఐదు రోజుల్లోనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నరు. అధికారంలోకి వచ్చి 21రోజులు అవుతున్న నేటికీ రుణమాఫీ చేయకపోవడం రైతులను మోసం చేయడమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తామని చెప్పిన ఆరుగ్యారెంటీలను వెంటనే ప్రజలకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పథకాలు ప్రతి ఒక్కరికి లబ్ది చేరే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తెలిపారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించామన్నారు. రాష్ట్రాన్ని సంక్షేమ రంగంలో అగ్రస్థానంలో నిలిపామని తెలిపారు. ప్రాజెక్టుల ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించి రైతుల కళ్ళల్లో ఆనందం చూసామన్నారు. బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల పాలనలో అచ్చంపేట ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు అంకూరీ అంజి, నాయకులు గణేష్ రావు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తొర్రూర్ పట్టణంలో రిజిస్టర్ హరికోట్ల రవి జన్మదిన వేడుకలు



**తొర్రూర్,(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 28:**

పట్టణ కేంద్రంలోని స్థానిక మాల మహానాడు ఆఫీసులో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ సమక్షంలో ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్టర్ హరికోట్ల రవి జన్మదిన వేడుకలు తొర్రూరు మాల మహానాడు నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన హాజరైన హరికోట్ల రవి తన పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో రిజిస్టార్ గా పనిచేస్తూ అనేక మందితో, అన్ని కుల సంఘాల ప్రముఖులతో పరిచయస్తుడిగా ఉండి ఉద్యోగస్తుడిగా మంచి పేరు ప్రతిష్టలను తెచ్చుకొని సేవలందిస్తూ వారి మన్ననలను పొందానని అన్నారు. ప్రజా సేవకుడిగా ముందుండి మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నా పుట్టినరోజు వేడుకలు ఈ రకంగా నిర్వహించినందుకు మాల మహానాడు డివిజన్ కమిటీకి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం డివిజన్ కమిటీ అధ్యక్షుడు గోడిశాల నవీన్ ఆధ్వర్యంలో హరికోట్ల రవిని సత్కరించారు. అనంతరం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో హరికోట్ల రవి సేవలు అభినందనీయమని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఉద్యమకారునిగా ఉద్యోగస్తునిగా మంచి పేరు ప్రతిష్టలు ఉన్న వ్యక్తి మాకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూ మమ్మల్ని ప్రోత్సహిస్తున్న హరికోట్ల రవి ప్రజాసేవలో ఉంటే మరింత బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు పోలీస్ బ్యూరో చైర్మన్ ఆశోద భాస్కర్, జిల్లా నాయకులు బొడ్డు అశోక్ గంపల శంకర్. జిల్లా అధికార ప్రతినిధి చిట్టి మల్ల మహేష్, జిల్లా ప్రచార కార్యదర్శి చేదల యాకాంతం, మండల నాయకులు యనమాల రాకేష్, గంపల ప్రవీణ్,అనిల్ అనపర్తి నాగేష్,ధర్మయ్య,గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో మొదటి రోజే అయిపోయిన

# అభయ హస్తం దరఖాస్తు ఫాంలు

**అచ్చంపేట అనేది ఒక వర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భారత్ డిసెంబర్ 28**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట డివిజన్లో 8 మండలాలలో అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అట్టహాసంగా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు గ్రామాల్లో ప్రజలు ఆసక్తి చూపుతున్నప్పటికీ ప్రతి మండలంలో మొదటి రోజు రెండు మేజర్ గ్రామపంచాయతీలను మాత్రమే ఎంపిక చేశారు.ఒక గ్రామపంచాయతీకి 500 దరఖాస్తులు మాత్రమే అధికారికంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి గ్రామపంచాయతీలకు సరఫరా చేశారు.అచ్చంపేట డివిజన్లోని అమ్రాబాద్ మండలానికి 1000, అచ్చంపేట మండలానికి 300, ఉప్పునుంతల మండలానికి 1000, లింగాల మండలానికి 1000 ఇలా తదితర మండలాల్లో ప్రజలకు సరిపడా దరఖాస్తులు లేక ప్రజలు అవస్థలు పడ్డారు.

**మొదటి రోజే దరఖాస్తు ఫాములు లేవు..**

అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తులను మొదటి రోజే అధికార యంత్రాంగం చాలీచాలనట్టుగా గ్రామ పంచాయతీలకు పంపించడంతో గ్రామాల్లో ప్రజలు అవస్థలు పడ్డారు.మొదటి రోజే ప్రభుత్వం సరఫరా చేసిన దరఖాస్తులు అయిపోవడంతో దరఖాస్తు చేసుకునే ప్రజలు ఇబ్బందులు పడుతూ దరఖాస్తుల కోసం జిరాక్స్ సెంటర్ లకు పరుగులు తీశారు.



**జిరాక్స్ సెంటర్ లకు కాసుల వర్షం..**

ప్రభుత్వం మొదటి రోజు చాలీచాలని దరఖాస్తులు పంపించడంతో జిరాక్స్ సెంటర్ల వద్ద దరఖాస్తులను కొనుగోలు చేశారు.ఒక్కొక్క సెంటర్ వద్ద ఒక రకంగా ఒక్క దరఖాస్తు కు రూ.20 నుంచి 60 వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది.తద్వారా దరఖాస్తులు అప్పుడే అయిపోవడం ఎలా అని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దరఖాస్తులు మళ్లీ వస్తాయని ప్రజలకు అవగాహన లేకపోవడంతో జిరాక్స్ సెంటర్ల వద్దకు పరుగులు తీస్తున్నారని అధికారులు తెలుపుతున్నారు.

**ఎంపీడీవో వివరణ ..**

దరఖాస్తులు అయిపోయిన విషయం పై అమ్రాబాద్ ఎంపీడీవో, అభయహస్తం స్పెషల్ అధికారి రామ్మోహన్ ను దిశ వివరణ కోరగా.. మండలానికి మన్ననూర్ అమ్రాబాద్ ప్రధాన గ్రామ పంచాయతీలకు కలిపి వెయ్యి దరఖాస్తులు మాత్రమే వచ్చాయని.. దరఖాస్తులు అయిపోయిన మాట వాస్తవమని జిల్లా కేంద్రం నుండి సరిపడా



దరఖాస్తులు రానున్నాయని వివరించారు.

**చెంచు పెంటలకు చేరని అభయహస్తం దరఖాస్తులు..**

నాగర్ కర్నూలు జిల్లా నల్లమల లోతట్టు ప్రాంతంలో ఉన్న ఆదివాసి చెంచుగూడలకు అభయహస్తం దరఖాస్తులు ఒక్కటి కూడా అందలేదని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసీలు అంటేనే అన్ని విషయాలలో.. ఉన్నత అధికారులు సైతం చెంచుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి.



## ప్రజాపాలన లోని అభయాస్త దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబరు 28**

తెలంగాణలో ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు చేరువయ్యేలా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోంది. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో ప్రకటించిన పథకాలకు ఒకే దరఖాస్తుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రైతుభరోసా, మహాలక్ష్మి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల సమస్యలకు సంబంధించి ఒకే దరఖాస్తు ఫారాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. దీనిలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చారకొండ మండలంలోని ఏర్పాటుచేసిన ప్రజా పాలన అభయా హస్తం దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఉన్న ప్రజలతో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారెంటీ ల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగినది. అదేవిధంగా దరఖాస్తు చేయడానికి వచ్చే ప్రజలకు అధికారులు వాడికి తెలియని విషయాలను తెలియజేస్తూ దరఖాస్తు ఫామ్ లో తప్పులు దొర్లకుండ పూర్తి చేసి తీసుకోవాలని సూచించడం జరిగినది. అదేవిధంగా వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించడం జరిగినది.

## ఆరు గ్యారంటీలు ప్రజలకు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.!

**ప్రజలు మధ్యవర్తులను ఎవరిని నమ్మవద్దు..!**

**అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అధికారుల చేత అందబడతాయి..!**

**అభయ హస్తం దరఖాస్తు సైతం అధికారులే ఇస్తారు...**

**జానకిపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు చిలక శివ..**

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు డిసెంబర్ 28:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో ఆరు గ్యారెంటీలు అందే విధంగా అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చూడాలని ముఖ్యంగా మధ్యవర్తులు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఇదివరకు గ్రామంలో అవి ఇప్పిస్తాం,ఇవి ఇప్పిస్తాం అని కొంతమంది అనామకులు ప్రజలను మభ్యపెట్టారని అలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలన్నారు.అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తు సైతం అధికారులే ఇస్తారన్నారు. డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు అభయ హస్తం గ్యారంటీలు దరఖాస్తు స్వీకరిస్తారని అందుకు జనవరి 2న జానకిపురం గ్రామ పంచాయతీ ద్వారా ఏర్పాట్లు చేశామన్నారు.



## చలితో గజ గజ వణుకుతున్న వృద్ధ యాచకులు

**దాతలు సహకరించి రగులు**

**ఇవ్వాలని వినతి**

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భారత్ డిసెంబర్ 28**

అచ్చంపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్నటువంటి వృద్ధాప్యచకులు ప్రతిరోజు రాత్రి ఆర్టీసీ బస్టాండ్ లో శ్వేత తీర్చుకుంటారు. ఏ క్రమంలో ఇప్పుడు ఎముకలు కొరికే చలి ఉండడంతో వృద్ధ యాచకులు చలితో గజగజ వనికి రాత్రిల్ల నిద్రపోకుండా చలిమంటలు కాపడం జరుగుతుంది. కావున ఎవరైనా దాతలు ముందుకొచ్చి ఈ వృద్ధ యాచకులకు రగ్గులు ఇచ్చి వారికి చలి నుండి ఉపశవాహనం కలిగించే విధంగా సహకరించాలని నేటి ఫోకస్ న్యూస్ ద్వారా దాతలకు కోరడం జరిగినది.

## చిన్నబీరవల్లిలో 139వ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ బోనకల్లు డిసెంబర్ 28:**



బోనకల్ మండల పరిధిలో గల చిన్న బిరవల్లి గ్రామపంచాయతీ నందు 139 వ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మొదటిగా గ్రామంలో ఏర్పాటు చేయబడ్డ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి బాణా సంచాల మోతలతో ఘనంగా నివాళులర్పించి కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు చేబోలు వెంకటేశ్వర్లు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ప్రాధాన్యతను తెలంగాణలో ఏర్పడినటువంటి ప్రజా ప్రభుత్వం యొక్క ప్రజాపాలన గురించి వివరించారు. గురువారం నుంచి ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామసభలందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చిన్నబేరవల్లి గ్రామ నాయకులు చంద్ర కిరణ్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గతం బాలరాజు మర్సకట్ల సంజీవరావు కాంగ్రెస్ బూత్ కమిటీ మెంబర్స్ సోమ శాంతయ్య బూసి శివాజీ సంద్ర వెంకటరావుబుద్ధ భూపాల్ కొల్లి వెంకటేశ్వర్లు మెట్టెల నరసింహారావు కోటపర్తి సతీష్ ఖమ్మంపాటి యోహాన్ ముల్లపాటి అబ్రహం గుజ్జు సురేష్ పాగి దేవ సహాయం తోటమాల రవిబాబు గతం పున్నారావు అధిక సంఖ్యలో మహిళలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద మొత్తంలో వారు పాల్గొన్నారు.

## వేప వృక్షం నరికివేత పై సమగ్ర విచారణ జరిపించాలి

**వరంగల్ పౌర స్పందన వేదిక.. నల్లెల రాజయ్య**

**హన్మకొండ(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 28:**





చౌరస్తా బస్టాప్ ఎదురుగా గల ప్రధాన రహదారి ప్రక్కనే గల వంద సంవత్సరాల పైబడిన వేప వృక్షము ఇటీవల నరికి వేతకు గురైంది.ఆ చెట్టు ఎదురుగా గల షాపుల యజమానుల అడిగి తెలుసుకోగా పొంతన లేని సమాధానాలుస్తుండటంతో వరంగల్ పౌర స్పందన వేదిక పక్షాన హన్మకొండ పట్టణ అటవీ శాఖ అధికారి ని కలిసి వేపవృక్షం నరికి వేతపై సమగ్ర విచారణ జరిపించి తమ అనుమతి లేకుండా అక్రమ నరికి వేతకు పాల్పడినట్లయితే సంబంధిత కారకులపై అటవీ చట్టం వాల్టా ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.

# ప్రభుత్వ ఆస్తులపై ప్రత్యేక దృష్టి సారిద్దాం

**-కంచె నిర్మించి కాపాడుకుందాం**

**-వనపర్తి**

**ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ జగత్ పల్లి డిసెంబర్ 28:



వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆస్తులపై ప్రత్యేక దృష్టిసారించి కంచెలు నిర్మించి కాపాడుకుందామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.

ప్రజాపాలన ప్రారంభ కార్యక్రమంలో భాగంగా గురువారం పెబ్బేరు మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.ఎమ్మెల్యే పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్టమొదటిసారిగా పెబ్బేరు పట్టణానికి వచ్చిన ఎమ్మెల్యేకు పెబ్బేరు మండల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.పెబ్బేరు పట్టణ శివారులోని వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్ నుంచి పెబ్బేరు పట్టణంలోని 9వ వార్డు వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం 9 వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఆరు గ్యారెంటీల లోని రెండు గ్యారెంటీలను అమలుపరిచిందని నేడు ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులను గ్రామ గ్రామణ గ్రామసభలు నిర్వహించి తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.డిసెంబర్ 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించే ఈ గ్రామ సభల్లో గ్రామాల్లోని అర్హులైన గ్రామస్తులందరూ 6 గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను అందజేయాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. గత ప్రభుత్వ హాయంలో ప్రభుత్వ ఆస్తుల కబ్జాలకు పాల్పడ్డారని నేడు కబ్జా కోరల్లో ఉన్న ప్రతి అంగుళాన్ని మనం వదిలి పెట్టే ప్రసక్తే లేదని తిరిగి ప్రభుత్వానికి అప్పజెపాల్సిందేనని ఆయన గంటపదంగా చెప్పారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ చింతల్ గాంగ్ వార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు ఎల్లస్వామి అశ్విని సత్యం, కమిషనర్ ఆదిశేషులు, రంజిత్ కుమార్ జిల్లా యువజన నాయకులు, వెంకటేష్ సాగర్,గంధం రాజశేఖర్,విజయ్ వర్ధన్ రెడ్డి, సురేందర్ గౌడ్, డైరెక్టర్ రాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఎన్నో ఏళ్ల తరబడి గ్రామంలో నెలకొన్న శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ముక్కు తీర్చుకున్న గ్రామ ప్రజలు

అచ్చంపేట నియోజకవర్గం( నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 28

అచ్చంపేట మండలం చెన్నారం గ్రామంలో నెలకొన్నటువంటి శ్రీ పబ్బతి అంజనేయ స్వామి మొక్కు నువ్వు తెలుసుకున్న గ్రామ ప్రజలు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని,అదేవిధంగా అచ్చంపేట ప్రాంతవాసి రేవంత్ రెడ్డి సీఎం అవ్వాలని, మరియు అచ్చంపేటలో డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలవాలని ఎన్నికల సమయంలో గ్రామస్తులు శ్రీ పబ్బతి అంజనేయ స్వామిని మొక్కుకున్నారు. కావున స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ వారి సతీమణి డాక్టర్ చిక్కుడు అనురాధ అమ్రాబాద్ జెడ్పిటిసి తో కలిసి చెన్నారం గ్రామస్తుల కోరిక మేరకు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి 116 టెంకాయలను వారు స్వయంగా కొట్టి మొక్కు తీర్చుకున్నరు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే దంపతులను గ్రామస్తులందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగినది.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 28:



గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని వెలికట్ట కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రతి కంఠం దేవేందర్ రాజు తెలిపారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకొని గురువారం మండలంలోని వెలికట్ట గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవేందర్ రాజు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను తీర్చినా అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయ్యిందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు తీసుకెల్లి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని కోరారు. పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడంలో పార్టీ కార్యకర్తలకు కృషి మరువలేని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, నాయకులు, పబ్బాల రాము, ధీకొండ రాధిక, బంధు శ్రావణి రాహుల్, వీరమనేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు వివిధ వినోద కార్యక్రమంలో క్యాంప్ ఫైర్ నిర్వహణ

**విద్యార్థులు క్రీడాల్లో పాఠశాల ప్రత్యేక దృష్టి ఉంచి క్రీడలో రాణించేందుకు కృషి చేస్తుంది**

**ఆర్యభట్ట కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్,చైర్మన్ నిలకుర్తి.మధుకర్ రెడ్డి**

తొర్రూర్,(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 28:

పట్టణ కేంద్రంలోని ఆర్యభట్ట కాన్సెప్ట్ స్కూల్ లో నిర్వహించిన క్యాంప్ ఫైర్ ప్రోగ్రాం సందర్భంగా నిలకుర్తి.మధుకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు పాఠశాల ను వేడెక్కించారు పాఠశాల లో నిర్వహించిన క్రీడలు ముగిసిన సందర్భంగా రాకింగ్, డీజే, మ్యూజిక్ ఏర్పాటుచేసి ఉత్సాహంగా నిర్వహించిన కార్యక్రమం లో పిల్లలు ఉపాధ్యాయులు తమ ప్రతిభ చాటారు రెండు, మూడు గంటలపాటు విద్యార్థుల నృత్య ప్రదర్శన తో కార్యక్రమం కొనసాగింది చక్కటి విందు కార్యక్రమంతో ఆనందంతో విద్యార్థులు ఉల్లాసంగా నూత్య ప్రదర్శన చేస్తు ఈరోజు ను మురిపిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# రామ చంద్రుల స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



అచ్చంపేట నియోజకవర్గ (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 28

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని చారగొండ మండలం సిర్సనగండ్ల గ్రామంలో శ్రీసీతాసామెత శ్రీరామ చంద్ర ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ దంపతులు స్వామివారి కల్యాణోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టర్ చిక్కుడు అనురాధ స్వాగతం పలికి ఎమ్మెల్యే దంపతుల చేతుల మీనగా అంగరంగ వైభవంగా శ్రీరామచంద్ర మాస కళ్యాణము వేద పండితుల ఆధ్వర్యంలో జరిగినది. తధానంతరము ఎమ్మెల్యే దంపతులకు వేద పండితులు స్వామి వారి ప్రత్యేక పూజలు చేయించి ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించడం జరిగినది . అదేవిధంగా ఆలయ ఏవో శాలువాలతో సత్కరించడం జరిగినది. ఈకార్యక్రమంలో గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధికంగా పాల్గొనడం జరిగినది.



# ప్రజా పాలనలో అభయ హస్తం దరఖాస్తు చేసుకుంటున్న గిరిజనులు

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి )ఆర్ భరత్ డిసెంబర్ 28



తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలనలోని అభయ హస్త దరఖాస్తులను నాగర్ కర్నూలు జిల్లా పదర మండలంలోని జ్యోతి నాయక్ తండ గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభలో గిరిజన ప్రజలు అభయ హస్తం దరఖాస్తును చేసుకున్నారు. దీని ద్వారా ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మరియు వృద్ధాప్య పింఛన్లు రాని వారికి వృద్ధాప్య పెన్షన్లు మరియు గృహ జ్యోతి ద్వారా విద్యుత్తు బిల్లులను అదేవిధంగా మహాలక్ష్మి పథకం ద్వారా వచ్చే లాభాల ద్వారా మా కుటుంబాలు ఆర్థికంగా మెరుగుపడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.